# లేవీయ కాండము 27వ అధ్యాయము

## మ్రొక్కుబడి చేసినయెడల నిర్ణయింపవలసిన వెల

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 2 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఒకడు విశేషమైన మ్రొక్కుబడి
చేసినయెడల నీవు నిర్ణయించిన వెలచొప్పున వారు యెహోవాకు దాని చెల్లిపవలెను. 3 నీవు నిర్ణయింపవలసిన వెలయేదనగా, ఇరువది
ఏండ్లు మొదలుకొని అరువది ఏండ్లవయస్సు వరకు మగవానికి పరిశుద్ధస్థలముయొక్క తులమువంటి యేబది తులముల వెండి
నిర్ణయింపవలెను. 4 ఆడుదానికి ముప్పది తులములు నిర్ణయింపవలెను. 5 అయిదేండ్లు మొదలుకొని యిరువది ఏండ్లలోపలి వయస్సు
గల మగవానికి ఇరువది తులముల వెలను, ఆడుదానికి పది తులముల వెలను నిర్ణయింపవలెను. 6 ఒక నెల మొదలుకొని అయిదేండ్ల
లోపలి వయస్సుగల మగవానికి అయిదు తులముల వెండి వెలను ఆడుదానికి మూడు తులముల వెండి వెలను నిర్ణయింపవలెను.
7 అరువది ఏండ్ల ప్రాయముదాటిన మగవానికి పదునైదు తులముల వెలను ఆడుదానికి పదితులముల వెలనునిర్ణయింపవలెను. 8 ఒకడు
నీవు నిర్ణయించిన వెలను చెల్లింపలేనంత బీదవాడైన యెడల అతడు యాజకుని యెదుట నిలువలెను; అప్పుడు యాజకుడు అతని వెలను
నిర్ణయించును. మ్రొక్కుకొనిన వాని కలిమి చొప్పున వానికి వెలను నిర్ణయింపవలెను. 9 యెహోవాకు అర్పణముగా అర్పించు పశువులలో
ప్రతిదానిని యెహోవాకు ప్రతిష్ఠితముగా ఎంచవలెను. 10 అట్టిదానిని మార్చకూడదు; చెడ్డదానికి ప్రతిగా మంచిదానినైనను మంచిదానికి
ప్రతిగా చెడ్డదానినైనను, ఒకదానికి ప్రతిగా వేరొకదానిని ఇయ్యకూడదు. పశువుకు పశువును మార్చినయెడల అదియు దానికి మారుగా
ఇచ్చినదియు ప్రతిష్ఠితమగును. 11 జనులు యెహోవాకు అర్పింకూడని అపవిత్ర జంతువులలో ఒకదానిని తెచ్చినయెడల ఆ జంతువును
యాజకుని యెదుట నిలువబెట్టవలెను. 12 అది మంచిదైతేనేమి చెడ్డదైతేనేమి యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడవగు
నీవు నిర్ణయించిన వెల స్థిరమగును. 13 అయితే ఒకడు అట్టిదానిని విడిపింపగోరిన యెడల నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు
వానితో కలుపవలెను. ఇల్లు, భూమి, పొలములకు సంభంధించి 14 ఒకడుతన యిల్లుయెహోవాకు ప్రతిష్ఠితమగుటకై దానిని ప్రతిష్ఠించిన
యెడల అది మంచిదైనను చెడ్డదైనను యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడు నిర్ణయించిన వెల స్థిరమగును. 15 తన
యిల్లు ప్రతిష్ఠించిన వాడు దాని విడిపింపగోరిన యెడల అతడు నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు దానితో కలుపవలెను;
అప్పుడు ఆ యిల్లు అతనిదగును. 16 ఒకడు తన పిత్రార్జితమైన పొలములో కొంత యెహోవాకు ప్రతిష్ఠించినయెడల దాని చల్లబడు
విత్తనముల కొలచొప్పున దాని వెలను నిర్ణయింపవలెను. పందుము యవల విత్తనములు ఏబది తులముల వెండి వెలగలది. అతడు
సునాదసంవత్సరము మొదలుకొని తన పొలమును ప్రతిష్ఠించినయెడల నీవు నిర్ణయించు వెల స్థిరము. 18 సునాద సంవత్సరమైన
తరువాత ఒకడు తన పొలమును ప్రతిష్ఠించినయెడల యాజకుడు మిగిలిన సంవత్సరము వరకు వానికి వెలను నిర్ణయింపవలెను. నీవు
నిర్ణయించిన వెలలో దాని వారడి తగ్గింపవలెను. 19 పొలమును ప్రతిష్ఠించినవాడు దాని విడిపింపగోరినయెడల నీవు నిర్ణయించిన
వెలలో అయిదవవంతును అతడు దానితో కలుపవలెను. అప్పుడు అది అతనిదగును. 20 అతడు ఆ పొలమును విడిపింపనియెడలను
వేరొకనికి దాని అమ్మినయెడలను మరి ఎన్నటికిని దాని విడిపింపవీలుకాదు. 21 ఆ పొలము సునాదసంవత్సరమున విడుదల కాగా
అది ప్రతిష్ఠించిన పొలమువలె యెహోవాకు ప్రతిష్టితమగును; ఆ స్వాస్థ్యము యాజకునిదగను. 22 ఒకడు తాను కొనిన పొలమును,
అనగా తన స్వాస్థ్యములో చేరనిదానిని యెహోవాకు ప్రతిష్ఠించిన యెడల 23 యాజకుడు సునాద సంవత్సరము వరకు నిర్ణయించిన
వెల చొప్పున అతనికి నియమింపవలెను. ఆ దినమందే నీవు నిర్ణయించిన వెల మేరచొప్పున యెహోవాకు ప్రతిష్ఠితముగా దాని
చెల్లింపవలెను. 24 సునాద సంవత్సరమున ఆ భూమి యెవని పిత్రార్జితమైనదో వానికి, అనగా ఆ పొలమును అమ్మిన వానికి అది
తిరిగిరావలెను. 25 నీ వెలలన్నియు పరిశుద్ధస్థలముయొక్క వెల చొప్పున నిర్ణయింపవలెను. ఒక తులము ఇరువది చిన్నములు.

**Leviticus 27 :*The law concerning vows, Of persons and animals.*** 27:1 And the LORD spake unto Moses, saying, 27:2 Speak unto the children of Israel, and say unto them, When a man shall make a singular vow, the persons *shall be* for the LORD by thy estimation. 27:3 And thy estimation shall be of the male from twenty years old even unto sixty years old, even thy estimation shall be fifty shekels of silver, after the shekel of the sanctuary. 27:4 And if it *be* a female, then thy estimation shall be thirty shekels. 27:5 And if *it be* from five years old even unto twenty years old, then thy estimation shall be of the male twenty shekels, and for the female ten shekels. 27:6 And if *it be* from a month old even unto five years old, then thy estimation shall be of the male five shekels of silver, and for the female thy estimation *shall be* three shekels of silver. 27:7 And if *it be* from sixty years old and above; if *it be* a male, then thy estimation shall be fifteen shekels, and for the female ten shekels. 27:8 But if he be poorer than thy estimation, then he shall present himself before the priest, and the priest shall value him; according to his ability that vowed shall the priest value him. 27:9 And if *it be* a beast, whereof men bring an offering unto the LORD, all that *any man* giveth of such unto the LORD shall be holy. 27:10 He shall not alter it, nor change it, a good for a bad, or a bad for a good: and if he shall at all change beast for beast, then it and the exchange thereof shall be holy. 27:11 And if *it be* any unclean beast, of which they do not offer a sacrifice unto the LORD, then he shall present the beast before the priest: 27:12

And the priest shall value it, whether it be good or bad: as thou valuest it, *who art* the priest, so shall it be. 27:13 But if he will at
all redeem it, then he shall add a fifth *part* thereof unto thy estimation. 27:14 And when a man shall sanctify his house *to be* holy
unto the LORD, then the priest shall estimate it, whether it be good or bad: as the priest shall estimate it, so shall it stand. 27:15
And if he that sanctified it will redeem his house, then he shall add the fifth *part* of the money of thy estimation unto it, and it
shall be his. 27:16 And if a man shall sanctify unto the LORD *some part* of a field of his possession, then thy estimation shall be
according to the seed thereof: an homer of barley seed *shall be valued* at fifty shekels of silver. 27:17 If he sanctify his field from
the year of jubile, according to thy estimation it shall stand. 27:18 But if he sanctify his field after the jubile, then the priest shall
reckon unto him the money according to the years that remain, even unto the year of the jubile, and it shall be abated from thy
estimation. 27:19 And if he that sanctified the field will in any wise redeem it, then he shall add the fifth *part* of the money of thy
estimation unto it, and it shall be assured to him. 27:20 And if he will not redeem the field, or if he have sold the field to another
man, it shall not be redeemed any more. 27:21 But the field, when it goeth out in the jubile, shall be holy unto the LORD, as a
field devoted; the possession thereof shall be the priest's. 27:22 And if *a man* sanctify unto the LORD a field which he hath
bought, which *is* not of the fields of his possession; 27:23 Then the priest shall reckon unto him the worth of thy estimation, *even*
unto the year of the jubile: and he shall give thine estimation in that day, *as* a holy thing unto the LORD. 27:24 In the year of the
jubile the field shall return unto him of whom it was bought, *even* to him to whom the possession of the land *did belong*. 27:25
And all thy estimations shall be according to the shekel of the sanctuary: twenty gerahs shall be the shekel.

## ప్రతిష్ఠించినదానిని అమ్మకూడదు, విడిపింపనుకూడదు

26 అయితే జంతువులలో తొలిపిల్ల యెహోవాది గనుక యెవడును దాని ప్రతిష్ఠింపకూడదు; అది ఎద్దయిననేమి గొఱ్ఱమేకల
మందలోనిదైననేమి యెహోవాదగును. 27 అది అపవిత్రజంతువైన యెడల వాడు నీవు నిర్ణయించు వెలలో అయిదవ వంతు దానితో
కలిపి దాని విడిపింపవచ్చును. దాని విడిపింపనియెడల నీవు నిర్ణయించిన వెలకు దాని అమ్మవలెను. 28 అయితే మనుష్యులలోగాని
జంతువులలోగాని స్వాస్థ్యమైన పొలములలోగాని తనకు కలిగినవాటన్నిటిలో దేనినైనను ఒకడు యెహోవాకు ప్రతిష్ఠించినయెడల
ప్రతిష్ఠించినదానిని అమ్మకూడదు, విడిపింపనుకూడదు, ప్రతిష్ఠించినసమస్తము యెహోవాకు అతిపరిశుద్ధముగాఉండును. 29 మనుష్యులు
ప్రతిష్ఠించు వాటిలో దేనినైనను విడిపింపక హతము చేయవలెను. 30 భూధాన్యములలోనేమి వృక్షఫలములో నేమి భూఫలములన్నిటిలో
దశమభాగము యెహోవా సొమ్ము, అది యెహోవాకు ప్రతిష్ఠితమగును. 31 ఒకడు తాను చెల్లింపవలసిన దశమభాగములలో దేనినైనను
విడిపింపగోరినయెడల దానిలో అయిదవ వంతును దానితో కలుపవలెను. 32 గోవులలోనేగాని గొఱ్ఱమేకలలోనేగాని, కోలక్రింద
నడుచునన్నిటిలో దశమభాగము ప్రతిష్ఠితమగును. 33 అది మంచిదో చెడ్డదో పరిశోధింపకూడదు, దాని మార్చకూడదు. దాని మార్చిన
యెడల అదియు దానికి మారుగా నిచ్చినదియు ప్రతిష్ఠితములగును; అట్టిదాని విడిపింపకూడదని చెప్పుము. 34 ఇవి యెహోవా సీనాయి
కొండ మీద ఇశ్రాయేలీయుల కొరకు మోషే ఇచ్చిన ఆజ్ఞలు.

***Devoted things not to be redeemed. - Conclusion. ---***27:26 Only the firstling of the beasts, which should be the
LORD'S firstling, no man shall sanctify it; whether *it be* ox, or sheep: it *is* the LORD'S. 27:27 And if *it be* of an unclean beast,
then he shall redeem it according to thine estimation, and shall add a fifth *part* of it thereto: or if it be not redeemed, then it shall
be sold according to thy estimation. 27:28 Notwithstanding no devoted thing, that a man shall devote unto the LORD of all that
he hath, *both* of man and beast, and of the field of his possession, shall be sold or redeemed: every devoted thing *is* most holy
unto the LORD. 27:29 None devoted, which shall be devoted of men, shall be redeemed; *but* shall surely be put to death. 27:30
And all the tithe of the land, *whether* of the seed of the land, *or* of the fruit of the tree, *is* the LORD'S: *it is* holy unto the LORD.
27:31 And if a man will at all redeem *ought* of his tithes, he shall add thereto the fifth *part* thereof. 27:32 And concerning the
tithe of the herd, or of the flock, *even* of whatsoever passeth under the rod, the tenth shall be holy unto the LORD. 27:33 He shall
not search whether it be good or bad, neither shall he change it: and if he change it at all, then both it and the change thereof shall
be holy; it shall not be redeemed. 27:34 These *are* the commandments, which the LORD commanded Moses for the children of
Israel in mount Sinai.